ప్రయాణం.. నరకప్రాయం

రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గుంతలుగా మారిన రోడ్డు

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద గుంతలుగా మారిన రోడ్డు

స్టేషన్‌ఘన్‌పూర్ : పేరు గొప్ప ఊరు దిబ్బ.. అన్నట్లు ఉంది స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని రోడ్ల పరిస్థితి. మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్ కేంద్రం, నియోజకవర్గ కేంద్రమని పేరుకు తప్ప అదేస్థాయిలో ఎక్కడా అభివృద్ధి కనిపించడం లేదు. ప్రధానంగా స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు అధ్వానంగా మారాయి. ఘన్‌పూర్ నుంచి శివునిపల్లి వెళ్లేందుకు ఉన్న రైల్వే అండర్‌బ్రిడ్జి రోడ్డు నాసిరకంగా ఉండటంతో ఇటీవల కురిసిన వర్షాలతో అది పూర్తిగా గుంతలమయంగా మారింది. స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి శివునిపల్లి, పాలకుర్తి తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రధాన దారి ఇదే కావడంతో నిత్యం ఈ రోడ్డు వెంట ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు వెళ్తుంటాయి. అయితే రోడ్డు పూర్తిగా గుంతలుగా మారి కంకరతేలి ఉండటంతో వాహనదారులకు సర్కస్ ఫీట్లు తప్పడం లేదు. గతంలో ఈ రోడ్డుపై పలు రోడ్డు ప్రమాదాలు జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు రైల్వే అండర్ బ్రిడ్జి రోడ్డు వద్ద ఎలాంటి లైట్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి వేళలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

లైట్లు లేక ఇబ్బందులు

స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి శివునిపల్లి వైపునకు కాలినడకన వెళ్లేవారు చీకట్లో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. వెలుతురు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రమాదకరంగా రైల్వేట్రాక్‌పై నుంచి వెళ్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతల రోడ్డును బాగు చేయాలని, అండర్‌బ్రిడ్జి వద్ద లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు.

క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

దేవరుప్పుల : వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన వారికి వల్లూరి ఫౌండేషన్ ఇండియా చైర్మన్ శ్రీనివాసారావు ఆధ్వర్యంలో పురస్కారాలు అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వీఎఫ్ఐ మండల కార్యదర్శి పడమటింటి యేసుపాదం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 17న రవీంద్ర భారతిలో రాష్ట్ర మంత్రులు, తదితర ప్రముఖులచే ఎంపిక కాబడిన వారికి పురస్కారాలు అందజేస్తారన్నారు. ఆసక్తి కలిగిన వారు 93810 13197 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రైతుబీమాకు దరఖాస్తు..

ఈ ఏడాది జూన్ 5వ తేదీలోపు పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బజ్జూరి దివ్య సూచించారు. దరఖాస్తు పత్రం నింపి ఈ నెల 13వ తేదీలోపు అందజేయాలని ఆమె తెలిపారు.

లక్ష్మీనర్సింహస్వామికి ప్రత్యేక మొక్కులు

జఫర్‌గఢ్ : మండలంలోని వేల్పుగొండ కొండపై వెలిసిన లక్ష్మీనర్సింహస్వామి వారికి భక్తులు మొక్కులు సమర్పించారు. శ్రావణ మాసంలో నెల రోజుల పాటు స్వామివారి జాతర జరుగుతుంది. కాలినడక భక్తులు కొండపైకి ఎక్కి ఆలయం ఎదుట ఉన్న కోనేరులో స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. కొండ దిగువన ఉన్న సీతారామచంద్ర స్వామి ఆలయంలో కూడా భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

‘వృక్షా’ బంధన్



లింగాలఘణపురం : వృక్షాలను కాపాడాలని కోరుతూ శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వృక్షానికి రక్షాబంధన్ చేశారు. చెట్లను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్షాబంధన్ సందర్భంగా కంకణబద్ధులు కావాలని కోరారు. సామాజిక కార్యకర్త మల్లేశం, గ్రామస్తులు గోపిక, సంధ్య, మల్లేశం, ఉపేందర్, మురళి, చంద్రశేఖర్, రవి, రాజు, సాయి, మణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన సోదరి



జనగామ: రాఖీ పండుగ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి సోదరి సద్గుణ రాఖీ కట్టి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఎమ్మెల్యే పల్లా జిల్లా ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా తీజ్ వేడుకలు



పాలకుర్తి : మండలంలోని నల్లిగాని తండాలో శనివారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ.. ప్రపంచంలోనే తీజ్ పండుగకు ఓ గొప్ప చరిత్ర ఉందన్నారు. తీజ్ పండుగను అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల, కాంగ్రెస్ నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, కున్సోత్ ప్రవీణ్ నాయక్, సోమన్న, సుధాకర్, మంగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు ఆలయంలో వారకల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిల్పూరు : బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం రెండో శనివారం వార కల్యాణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉదయం అర్చకులు సుదర్శన హోమం, మాస, స్వామి వారి వార కల్యాణం నిర్వహించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల ఆధ్వర్యంలో చిన్నపెండ్యాలకు చెందిన తంగళపల్లి రామస్వామి-లక్ష్మి, గంధం వేణుగోపాల్-నాగస్రవంతి, శ్రీకాంత్-తనూజలు భక్తులకు అన్నదానం చేశారు. వెంకటయ్య, సంగోజు మోహన్-శంకరలక్ష్మి, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుష్పాలంకరణలో స్వామివారు

శ్రావణ మాసం, శ్రావణ నక్షత్రం శనివారం సందర్భంగా వేంకటేశ్వర స్వామి వారు వివిధ పుష్పాల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దాతలు పరిగిన శ్రీధర్, వనపర్తి శ్రీనివాస్-నవ్య ఉదయం ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ శ్రీధర్‌రావుల ఆధ్వర్యంలో పుష్పాలను ఇవ్వగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు.

వైద్యసేవలపై ఆరోగ్యమిత్రల ఆరా

దేవరుప్పుల : దివంగత నేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం పొందిన రోగుల స్థితిగతులపై ఆరోగ్యమిత్రలు ఆరా తీశారు. ఇటీవల మండల కేంద్రంలోని ఓ భవనం గోడకూలి ఉపేంద్ర కాలు విరిగింది. పాలకుర్తి ఆరోగ్య మిత్ర ఉప్పుల పరుశరాములు ఆధ్వర్యంలో జనగామ కేంద్రంలోని ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా శస్త్ర చికిత్స చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉచిత వైద్యసేవలు అందిన తర్వాత రోగుల ఆరోగ్య స్థితిగతులపై క్షేత్రస్థాయి సందర్శనలు చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తరిగొప్పుల: సిబ్బందికి రాఖీ కడుతున్న ఎస్సై శ్రీదేవి



పాలకుర్తి టౌన్: రాఖీ కడుతున్న సోదరీమణులు



వినాయకుడి విగ్రహానికి రాఖీ కడుతున్న చిన్నారులు



ఘనంగా రక్షాబంధన్

రాఖీ పౌర్ణమి వేడుకను జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మానాన్నల ప్రతిరూపాలైన సోదరులకు రాఖీలు కట్టేందుకు వచ్చిన ఆడపడుచులతో గ్రామాల్లో సందడి నెలకొంది. ‘నీవు నాకు రక్ష, నేను మీకు రక్ష, మనకు ఆ దేవుడు రక్ష’ అంటూ మహిళలు తమ సోదరులకు రక్షాబంధన్ చేశారు. రాఖీలు కట్టి మిఠాయిలు అందించిన ఆడపడుచులకు సోదరులు కట్నకానుకలతో ప్రేమను చాటుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్


జనగామ: మహంకాళి కుటుంబంలోని ఏడుగురు అన్నదమ్ములకు రాఖీ కడుతున్న సోదరి


సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి


స్టేషన్‌ఘన్‌పూర్: మాజీ ఎమ్మెల్యే రాజయ్యకు రాఖీ కడుతున్న సోదరీమణులు


పాలకుర్తి టౌన్: ఎర్రబెల్లి దయాకర్‌రావుకు..


జఫర్‌గఢ్: మాఇల్లు అనాథ ఆశ్రమంలో..


జనగామ: పాతబీటుబజారులో..


కొడకండ్ల: రాఖీలు కడుతున్న చిన్నారులు


జనగామ: రాఖీ వేడుకలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గొర్రెల కాపరులు..


నర్మెట: పీహెచ్‌సీలో..


చిల్పూరు: చిన్నపెండ్యాలలో..

‘సెల్ఫీ విత్ రాఖీ’కి అపూర్వ స్పందన


అనంతోజు మేఘన,చీటకోడూరు, జనగామ మండలం


గునిగంటి రామకృష్ణ, విజయలక్ష్మి, అలివేణి మంగ, జనగామ పట్టణం


తమ్ముడు జైనస్రితిక నందన్‌తో..


నల్లా శ్రీమన్నారాయణ, బీరప్పగుడి ఏరియా, జనగామ


తమ్ముడికి రాఖీ కడుతున్న కవలలు


జనార్దనాచారి, పెంబర్తి


గన్ను కార్తీక్, 14వ వార్డు, జనగామ


గండి ఝాన్సీ, జనగామ


సమీక్ష, హార్దిక్‌సాయి, జనగామ


సత్యపాల్, సీసీ,అడిషనల్ కలెక్టర్, జనగామ


బర్ల అనిల్‌కుమార్, అనూష, నెల్లుట్ల, స్టేషన్‌ఘన్‌పూర్


శ్రీస్మితరెడ్డి, స్వీకృత్‌రెడ్డి, జనగామ


ఇమ్మడి కవిత, పాలకుర్తి

‘ఎస్టీ డిక్లరేషన్ అమలు చేయాలి’


జనగామ: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న గిరిజన మోర్చా నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న సాధిక్ అలీ

జనగామ రూరల్ : ఎన్నికల సమయంలో చేవెళ్ల సభ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎస్టీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బానోత్ రామకోటి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో జనగామలో ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేవెళ్ల సభలో 12 అంశాలతో కూడిన హామీలను ఇవ్వడం జరిగిందన్నారు. గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవర ఎల్లయ్య, లక్ష్మణ్‌నాయక్, ధరావత్ రాజు నాయక్, భూక్యా అనిల్‌నాయక్, రవిరాజా, రమేష్, నరేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ జీవన రక్షణే ప్రధాన సమస్య

జనగామ : భారత ఆదివాసీ జీవన రక్షణ నేటి ప్రధాన సమస్య అని, అడవుల రక్షణ నిరంతరం కొనసాగాలంటే ఆదివాసుల రక్షణ ఒక్కటే మార్గమని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది సాధిక్ అలీ పేర్కొన్నారు. శనివారం స్థానిక గిరిజన మహిళా డిగ్రీ గురుకుల కళాశాలలో సాధిక్ ఫౌండేషన్, కళాశాల సంయుక్తంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


నర్మెట: జెండాను ఆవిష్కరిస్తున్న నరేష్


పాలకుర్తి టౌన్‌లో..

నర్మెట : యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్ర నరేష్ గౌడ్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి వెన్నుముక వంటి యువత రాజకీయాల్లో ప్రత్యక్ష పాత్ర పోషించాల్సిన అవసరముందని అన్నారు. రాజబోయిన లక్ష్మీనారాయణ, ఫరీదుల లింగరాజు, దేవులపల్లి భాగ్యలక్ష్మి, గద్దల శోభ, కన్నెబోయిన రామకృష్ణ, శ్రీధర్, మహేశ్, ప్రశాంత్, వినోద్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్ : స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. రాజేష్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అత్యధికంగా సభ్యత్వం కలిగిన అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అన్నారు. యూత్ కాంగ్రెస్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల ,పెద్దవంగర మండలాల అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, మదాసు హరీష్, హరికృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కమ్మగాని శ్రావణ్, శ్రీధర్, అశోక్, పుల్లి వేణు, మధు భాస్కర్, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో యజ్ఞోపవీత ధారణ


పాలకుర్తి టౌన్ : పంచగుళ్ల ఆలయంలో పట్టు వస్త్రాలతో వెళ్తున్న పద్మశాలీ కులస్తులు

పాలకుర్తి టౌన్ : మండలంలోని పంచగుళ్లలో జంద్యాల పౌర్ణమిని పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు. కులపెద్దలు పెనుగొండ రమేష్, చిలుకమారి ఉప్పలయ్య పట్టు వస్త్రాలను ఆలయానికి తీసుకెళ్లారు. ఓంకారేశ్వర ఆలయంలో గంగు దీపక్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్త మార్కండేయ స్వామివారికి అభిషేకం చేశారు. పద్మశాలీలు యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డాక్టర్ మేడరాపు సుధాకర్, పద్మశాలీ సంఘం పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, సుదర్శన్, సోమేశ్వర్, వరప్రసాద్, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, సమ్మయ్య, గౌరయ్య పాల్గొన్నారు.

నూలు పుట్టిన రోజు రాఖీ వేడుకలు


చిల్పూరు: వేడుకలు నిర్వహిస్తున్న పద్మశాలీలు

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని మార్కండేయ ఆలయంలో శనివారం పద్మశాలీల ఆధ్వర్యంలో నూలు పుట్టిన రోజు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్చకుల వేదమంత్రాల నడుమ నూలు పోగులు ధరించి రక్షా బంధన్ నిర్వహించారు. పెద్ద కుమారస్వామి, బత్తుల రాజన్‌బాబు, యుగందర్, రాజమౌళి పాల్గొన్నారు.

వంతెనను వెంటనే నిర్మించాలి


రిలే నిరాహార దీక్షలు చేస్తున్న కమిటీ సభ్యులు

జనగామ రూరల్ : గానుగుపహాడ్ చీటకోడూర్ వంతెనలు వెంటనే నిర్మించాలని బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారంతో 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వడ్లకొండ గానుగుపహాడ్ వద్ద కొట్టుకపోయిన చీటకోడూర్ వంతెనను నిర్మించడంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు సలేంద్రి, కొమురయ్య, కాటిక ఐలేను, దండెబోయిన రమేష్, వేణు, భిక్షపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ


పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వంశీధర్‌రెడ్డి, శివకుమార్

లింగాలఘణపురం : మండలంలోని క్లాం పీఏసీఎస్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్ తండ్రి నర్సయ్య (65) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కాగా నర్సయ్య మృతదేహానికి మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ మూర్తి, డైరెక్టర్లు మోహన్, నాయకులు తదితరులు ఉన్నారు.